GHMC hmda Growing Global TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY

# క్రైమ్ THE మిర్రర్ ®

Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

శనివారం 20 -9-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## ప్రచార బోర్డులతో రెండు నిండు ప్రాణాలు బలి...

- తొలగించి ఆవేదన వ్యక్తం చేసిన మృతుల బంధువులు, స్నేహితులు..!?
- కాసింత రోడ్లలోనే నిర్లక్ష్యంగా పెట్టిన రెయిన్బో బోర్డులు..!?
- అర్ధ రాత్రుల్లు బోర్డులు పెడుతున్న వ్యక్తులు!??
- ప్రజల ప్రాణాలు లెక్కచెయ్యని పంచాయతీ అధికారులు..!?




## రెచ్చిపోతున్న దొంగలు

రోడ్లపై నడుచుకుంటూ వెళ్లే వారికే కాదు.. ఇంట్లో ఉన్న ఒంటరి వృద్ధ మహిళకూ నగరంలో రక్షణ లేకుండా పోతుందంటూ నగర వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం ఉదయం వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో సహారా ఎస్టేట్‌లో ఇట్లో ఉన్న ఓ మహిళ కండ్లలో కారం చల్లి ఆమె మెడలో ఉన్న బంగారు ఆభరణాలను ఓ గుర్తుతెలియని మహిళ అపహరించింది. ఈ నెల 10న కూకట్‌పల్లిలో నివాసముండే రేణు అగర్వాల్‌ను ఆమె వద్ద పనిచేసే వ్యక్తులు హతమార్చి ఇంట్లో దొంగతనం చేసి పరారయ్యారు.



# కనుమరుగవుతున్న కుంట కట్టలు...

# పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు



- కోట్ల ప్రాజెక్టులు మాత్రమే చూస్తారా.. కాస్త ప్రజల గురించి కూడా ఆలోచించండి..!?
- ఏండ్ల నాటి నిర్మాణమైన చెరువులను, కుంటలను తొలగించే అధికారం ఎవరిచ్చారు..!?
- కోతకు గురవుతున్న పంటపొలాలు.. భూగర్భ జలాలు అట్టడుగు..!?
- పర్యవేక్షణ శూన్యం.. మాయమవుతున్న ప్రభుత్వ నిర్మాణాలు!?
- ప్రభుత్వ సొమ్మును బుగ్గిపాలులో అధికారుల వాటా ఎంత..!?
- కబ్జా కొరల్లో చెరువులు, కుంటలు, కాలువల భూములు..!?

2లో



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):**

అప్పటి పెద్దల ఆలోచన నేటి తరానికి ఇప్పటికి అర్ధం కాని పరిస్థితి.. వాతావరణ అనుకూలం, నీటి ప్రవాహం, అనువైన ప్రాంతాల మీద పట్టున్న పెద్దలు, ప్రభుత్వ సహాయంతో లక్షలు ఖర్చుపెట్టి, ఆ రోజుల్లోనే ముందొచ్చే విపత్తును కనిపెట్టి, ప్రణాళికలు సిద్ధం చేసేవారు.. భూగర్భ జలాలు అడుగంటకుండా, సారవంతమైన భూములు కోతకు గురికాకుండా, నష్టం 10 రెట్లు అయినా, లాభం 100 రెట్లు ఉండేలా ముందస్తు ఆలోచనలు చేసేవారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు సమయంలో, రైతులకు అనుకూలంగా, వర్షాధారానికి అణువుగా, లక్షల రూపాయల బడ్జెట్ తో, తిండి గింజల సరఫరాతో వేసిన కుంట కట్టలు, చెరువు కట్టలు, కాలువలు నేడు కనుమరుగైపోతున్నాయి.. వాటి మటుమాయంతో రైతన్నకు కష్టం వచ్చిపడిందనే చెప్పుకోవాలి. ఏ కాలమైనా భూగర్భ జలాలు, అడుగంటకుండా, నీరు లేక పంటపొలాలుఎండిపోకుండా కాపాడేవి చెరువులు, కుంటలు. అలాంటి రైతు నేస్తాలను నేలమట్టం చేసి, కబ్జా చేస్తూ, మిగిలిన రైతులను ఇబ్బంది పెడుతున్నారు కొంతమంది..!?

# కనుమరుగవుతున్న కుంట కట్టలు... పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు..!?

(మొదటి పేజీ తరువాయి)

మండల పరిధిలోని కొండూరు గ్రామపంచాయతీ నందు, అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పేద ప్రజలకు ఉపాధి కల్పించడమే కాకుండా, సుస్థిర ఆస్తుల నిర్మాణం, వ్యవసాయ రంగానికి ఉపయోగపడేలా, లోతట్టు ప్రాంతాలలో పొడవాటి కట్టను నిర్మాణం చేపట్టి, అక్కడి రైతుల రుణం తీర్చుకుంది అప్పటి ప్రభుత్వం. దీనివల్ల భూగర్భ జలాలు పెరిగి, రైతులకు నీటి కష్టం అనేది లేకుండా సాగుకు ఉపయోగపడేలా చేశారు అధికారులు. కానీ కొంతమంది ఈ కట్టను ధ్వంసం చేసి, నేలమట్టం చేసి కబ్జాలు చేస్తున్నారు.. కొండూరు గ్రామపంచాయతీ పరిధిలో, రెండు చోట్ల ఈ ఘటన చోటు చేసుకుంది.. ప్రభుత్వం నిర్మించిన కట్టను కూల్చడానికి అనుమతి, సదరు వ్యక్తులకు ఎవరిచ్చారు..!? ప్రజాప్రయోజనాల కోసం ప్రభుత్వం చేపట్టిన, ఖచ్చిత నిర్మాణాన్ని వ్యక్తుల స్వలాభం కోసం నీరుగార్చారు..!? ప్రస్తుతం ఎగువ నుండి వచ్చే నీరు, ఒకచోట నిలబడే అవకాశం లేకుండా, సారవంతమైన భూములు కోతకు గురై, రైతన్నల గుండెల్లో బాధను మిగులుస్తుంది.. కుంటలు చెరువులు లేకుండా, భూగర్భ జలాలు లేక, మోటర్లు బురదను చిమ్మే పరిస్థితి ఏర్పడింది.. ప్రజలకు ఉపయోగపడే, రెండు చోట్ల నిర్మించిన కట్ట నిర్మాణాన్ని ధ్వంసం చేసి, నేలమట్టం చేసిన సదరు వ్యక్తులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, కొండూరు ప్రజలు ఉన్నత అధికారులను కోరుతున్నారు..

**ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణం!?**

ప్రభుత్వం చేపడుతున్న కోట్ల రూపాయల ప్రాజెక్టులను, కంటికి రెప్పలా కాపాడుతున్న ఇరిగేషన్ అధికారులు, గత ప్రభుత్వాలలో ప్రజల బాగుకోసం నిర్మించిన కుంటలను, చెరువులను, కాలువలను గాలికి వదిలేశారు..!? ఏమాత్రం పర్యవేక్షణ లేకపోవడం వల్లే, ఈ నిర్మాణాలు నేలమట్టం అవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు..!? ఒక్కరిద్దరి స్వలాభం కోసం, గ్రామప్రజలను ఇబ్బంది పెడుతున్న సదరు వ్యక్తులపై చర్యలు



తీసుకోకపోవడం, నేడు మండలంలో చర్చనీయాంశంగా మారింది.. అప్పటి రోజుల్లోనే లక్షల రూపాయలు ఖర్చు చేసిన, ప్రభుత్వ లక్ష్యం, ఇప్పటి ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం వల్ల నీరుగారిపోతుందని ప్రజలు అనుకుంటున్నారు.!? శివన్నగూడెం, కిష్టరాయినిపల్లి ప్రాజెక్టులపై ఇరిగేషన్ అధికారులకు ఉన్న శ్రద్ధ, ఇంతకుముందే నిర్మాణమైన వాటిపై ఎందుకు లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు..!? ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం వల్లే, కుంటలు, చెరువులు, కాలువలు, కనుమరుగైపోతున్నాయని మండల ప్రజలు మండిపడుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు, వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ప్రచార బోర్డులతో రెండు నిండు ప్రాణాలు బలి..

**చింతపల్లి, యాచారం(క్రైమ్ మిర్రర్):** రోడ్డు పక్కన పెట్టిన ప్రచార బోర్డులను "డీ" కొట్టి రెండు నిండు ప్రాణాలు బలిఅయిన సంఘటన, గతకొన్ని రోజుల క్రితం మాల్ పట్టణం నందు చోటు చేసుకుంది..!? ఇప్పటికే మాల్, గోడుకొండ్ల రోడ్లు ఇరుకుగా ఉండి, ప్రజలు వాహనదారులు ఇబ్బంది పడుతున్న క్రమంలో, అప్పటికప్పుడే రోడ్డు మధ్యలో రెయిన్బో బోర్డులు వెలిసాయి..!? గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం, అనుమతి ఇచ్చామని అధికారులు చెబుతున్నప్పటికీ, వాహనదారులకు, ప్రజలకు ప్రమాదం ఉందని పంచాయతీ అధికారులు గమనించలేక పోయారు.!? ఆదాయం ఎవరికి వచ్చిందో తెలియదు కానీ..!? ఈ నిర్లక్ష్యం వల్ల ఇద్దరు యువకులు దుర్మరణం పాలయ్యారు..బైక్ పై వెళ్తున్న ఇద్దరు యువకులు, ఆ బోర్డుల అంచులను బలంగా తాకి, అక్కడికక్కడే మృతి చెందారు.. యువకుల మృతితో ఆగ్రహం వ్యక్తం చేసిన స్నేహితులు, కుటుంబ సభ్యులు నాటిన ప్రచార బోర్డులను పూర్తిగా తొలగించి, వారి ఆవేదనను బాధను వెల్లగక్కారు..!? ప్రాణాలకు విలువ ఇవ్వని అధికారులు, వ్యాపారులు కలిసి మళ్లీ ఈ దందాను మొదలు పెట్టారని, అర్ధరాత్రుల్లు కలిపిన సిమెంట్ మిశ్రమాన్ని ముందే తయారు చేసుకొని వాహనాలలో వచ్చి, బోర్డులను పాతున్నారని, ప్రజల ప్రాణాల కంటే డబ్బే ఎక్కువైందా అంటూ, ప్రభుత్వ అధికారులను ప్రశ్నిస్తున్నారు స్థానిక ప్రజలు..!? ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకోని, ఆ అభివృద్ధి నిధి ఎవ్వరి కోసమని, ఆ అనుమతి వెనుక ఉన్న అసలు మతలబు ఏంటని





నిలదీస్తున్నారు..!? కడుపు కాలి ఉన్న వారిని వదిలేసి, దందాకు సహకరిస్తున్న ఆ అధికారులకు మనసు లేదా అని అడుగుతున్నారు..!? అర్ధ రాత్రుల్లు బోర్డులు నాటుతున్నారంటే.. వ్యాపారుల వెనుక ఉండి చేస్తున్న కొంతమంది కుట్రలపై అనేక విమర్శలు వినిపిస్తున్నాయి..!? కాసింత పని సారూ.... అని చెప్పులు అరిగినా తీర్చలేని అధికారులకు ఈ యాడింగ్ బోర్డ్స్ పై మక్కువ దేనికని అడుగుతున్నారు..!? ఈ ఇరుకు రోడ్లను చూసి, ప్రజల ప్రాణాలను డ్రుష్టిలో పెట్టుకొని, ఇచ్చిన అనుమతులను వెన్నక్కి తీసుకోవాలని, మాల్, గోడుకొండ్ల పంచాయతీ అధికారులను ప్రజలు కోరుతున్నారు..!? ఈ కారణం చేత మరో సారి ప్రమాదం జరిగితే ఊరుకునేది లేదని, ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నారు..!?

## బివిఆర్ఐటి హ్యాకథాన్-2025లో 50 జట్లు జాతీయ స్థాయికి ఎంపిక

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 19:** బివి రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నర్సాపూర్ లో సెప్టెంబర్ 18, 19 తేదీల్లో నిర్వహించిన స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాకథాన్-2025 ఘన విజయంతో ముగిసింది. ఈ కార్యక్రమాన్ని డైరెక్టర్ డాక్టర్. కె. లక్ష్మీ ప్రసాద్, కళాశాల మేనేజర్ బాపిరాజు, విభాగాధిపతులు, అధ్యాపకులు సమక్షంలో ప్రారంభించారు. ఈ రెండు రోజుల హ్యాకథాన్‌లో మొత్తం 362 జట్లు, 62 హార్డ్‌వేర్, 300 సాఫ్ట్‌వేర్ జట్లు తమ వినూత్న ఆవిష్కరణలను ప్రదర్శించాయి. హార్డ్‌వేర్ విభాగం భౌతికరూపంలో 18వ తేదీన, సాఫ్ట్‌వేర్ విభాగం ఆన్‌లైన్‌లో 19వ తేదీన నిర్వహించబడింది. విద్యార్థులు స్మార్ట్ ఆటోమేషన్, గ్రీన్ టెక్నాలజీ, రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీ, ఆరోగ్యరంగ టెక్నాలజీ, విపత్తు నిర్వహణ వంటి విభిన్న సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను అందించారు. సివిల్, ఈఈఈ, మెకానికల్, ఈసీఈ, పీహెచ్‌ఈ, బిఎమ్ఈ, కెమికల్, సిఎస్ఈ, ఐటీ, ఏఐడీఎస్ విభాగాల అధ్యాపకులు జ్యూరీ సభ్యులుగా వ్యవహరించి అన్ని జట్ల ప్రదర్శనలను నిష్పాక్షికంగా పరిశీలించారు. మొత్తం 362 జట్లలో 50 ఉత్తమ జట్లు షార్ట్‌లిస్ట్ చేయబడ్డాయి. ఈ ఎంపికైన జట్లకు జాతీయ స్థాయి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2025 లో పాల్గొనే అవకాశం లభించనుంది. ఈ హ్యాకథాన్ విద్యార్థుల్లో సాంకేతిక సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా, దేశానికి అవసరమైన వినూత్న పరిష్కారాలను ఆవిష్కరించే దిశగా ప్రోత్సహించిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి డా.యు గనేష్ నాయుడు కోఆర్డినేటర్‌గా వ్యవహరించగా, శ్రీనివాసరావు ఐ ఐ సి కన్వీనర్ గా సహకరించారు. డైరెక్టర్, ప్రిన్సిపాల్, ఏ ఓ మరియు అన్ని విభాగాధిపతులు ఈ కార్యక్రమ విజయానికి ముఖ్య కారణమని విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగ అధిపతులు, డీన్స్, ఫాకల్టీ మెంబర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ న్యాయవాదులుగా నియమితులైన పైళ్ళ లింగారెడ్డి, బొల్లెపల్లి కుమార్ కు సన్మానం

**భువనగిరి, సెప్టెంబర్ 19(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టులో ప్రభుత్వ న్యాయవాదులుగా నియమితులైన పైళ్ళ లింగారెడ్డికి, ప్రభుత్వ ప్రత్యేక న్యాయవదిగా నియమితులైన బొల్లెపల్లి కుమార్ కు జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలోని సమావేశ మందిరంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా లింగారెడ్డి, కుమార్ మాట్లాడుతూ మమ్ములను ప్రభుత్వ న్యాయ వాదులుగా నియమాకానికి సహకరించిన స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా పరిధిలోని మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ లకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వి.వి గౌడ్, అడిషనల్ పిపి వంచ దామోదర్ రెడ్డి, న్యాయవాదులు ఎం. రాజిరెడ్డి, నక్కల మల్లేశం, నరసింహ యాదవ్, బబ్బురి హరినాథ్, కేశవరెడ్డి, విద్యాసాగర్, జంగారెడ్డి, రాంమ్ రెడ్డి, జిట్ట భాస్కర్ రెడ్డి ఉపాధ్యక్షురాలు రేణుక, కోశాధికారి చంద్రశేఖర్ రెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బి వి ఆర్ ఐ టీ లో "ఇమాజిన్ జపాన్" పెయింటింగ్ పోటీలు

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 19:** జపాన్ కల్చర్‌ని ప్రతిబింబిస్తూ.. "ఇమాజిన్ జపాన్" పెయింటింగ్ పోటీలను నర్సాపూర్ బీవీఆర్ఐటీ లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రాడ్యుయేట్ స్టడీ అబ్రాడ్ సెంటర్ మరియు జపనీస్ భాషా విభాగం సంయుక్తంగా నిర్వహించాయి. మొత్తం 67 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ పోటీలో పాల్గొని, జపాన్ సంస్కృతి, సంప్రదాయాలు, ఆవిష్కరణలను తమ కళాత్మక సృజనాత్మకతతో కాన్వాస్‌పై చిత్రించారు. ఈ కార్యక్రమానికి జపాన్ నుండి ప్రముఖులు ప్రొఫెసర్ డా. యుకియో నాగనో, సాగా యూనివర్సిటీ, జపాన్, ప్రత్యేక ప్రొఫెసర్ డా. షుచి టోరి, కురుమే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, జపాన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారి సమక్షం విద్యార్థులకు మరియు అధ్యాపకులకు జపాన్ విద్యాసంబంధ అంశాలు, సంస్కృతిపై మరింత లోతైన అవగాహన కల్పించారు. ఇమాజిన్ జపాన్ పెయింటింగ్ పోటీని నిర్వహించడం వెనుక ప్రధాన లక్ష్యం, జపాన్‌లోని ఉన్నత విద్య, సంస్కృతి మరియు సంప్రదాయాలపై అవగాహన, గౌరవం పెంపొందించడం అని అన్నారు. ఈ పోటీలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు జపాన్ జీవితంలోని వివిధ అంశాలైన అందమైన ప్రదేశాలు, సాంస్కృతిక కట్టడాలు, సంప్రదాయాలు మరియు ఆధునికతను తమ చిత్రాలలో చూపించారు. పోటీలో విజేతలకు బహుమతులు అందజేసి, వారి కళా నైపుణ్యాన్ని గుర్తించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ కె. లక్ష్మీ ప్రసాద్ మాట్లాడారు. ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లినప్పుడు అక్కడి విద్య అవకాశాలు మరియు సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకున్నప్పుడు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేదుకు తమ కళాశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. విశాల దృష్టి కల మా శ్రీ విష్ణు విద్య సంస్థల చైర్మన్ శ్రీ కే వి విష్ణు రాజు ఉన్నత మైన ఆలోచనలకు ఈ కార్యక్రమం ఒక ఉదాహరణ అని చెప్పారు "ఇమాజిన్ జపాన్" పెయింటింగ్ పోటీకి వచ్చిన స్పందన పట్ల మేము చాలా సంతోషిస్తున్నాం అని డా. కె. లక్ష్మీ ప్రసాద్, డైరెక్టర్, బీవీఆర్ఐటీఎన్ అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ప్రపంచ దృక్పథాన్ని పెంచడానికి మరియు సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సహించడానికి చాలా ముఖ్యమైనవి అని



అన్నారు. ఈ పోటీ కళాత్మక వ్యక్తీకరణకు ఒక వేదికగా నిలవడమే కాకుండా, ప్రపంచ దృక్పథాన్ని ప్రోత్సహించడం మరియు విద్యార్థులకు మంచి అనుభవాలను అందించాలనే బీవీఆర్ఐటీ నిబద్ధతను పునరుద్ఘాటించింది. ఈ కార్యక్రమంలో శ్రీ విష్ణు విద్య సంస్థల డీన్ డా. రాజు ఏడ్ల, జీఎస్ఏసీ నుంచి కె. ప్రణీత మరియు జపనీస్ భాషా ఉపాధ్యాయురాలు లవీనా అరోరా ఎంతో సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగ అధిపతులు, డీన్స్, ఫాకల్టీ మెంబర్స్, వివిధ రాష్ట్రాల, ప్రఖ్యాత యూనివర్సిటీ, ఇంజనీరింగ్ కళాశాల ల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల మేనేజర్ బాపిరాజు, సురేష్, ఎఓ ల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

## మహిళలకు మెరుగయిన వైద్యం అందించాలి : డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్

- గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలి
- అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారి సశక్తి పరివార్ కార్యక్రమం







**మునుగోడు (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించడం కోసమే భారతప్రభుత్వం స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం చేపడుతుందని జిల్లా వైద్యాధికారి డిఎంహెచ్వో పుట్ల శ్రీనివాస్ అన్నారు.స్వస్త్ నారి సశక్తి పరివార్ కార్యక్రమంలో బాగంగా మునుగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమములో డిఎంహెచ్వో పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డి వేణుగోపాల్ రెడ్డి, పాల్గొని మండల వైద్య అధికారులతో కలిసి ప్రారంభించారు.గైనకాలజిస్ట్ డాక్టర్ వింద్యావళి మహిళలకి పరీక్షలు నిర్వహించి పలు సూచనలు ఇచ్చారు.. డిఎంహెచ్వో పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు వైద్య శిబిరాల ద్వారా మహిళలకు మెరుగయిన వైద్య సేవలు అందించాలని,అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారి సశక్తి పరివార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనీ ,ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు..ఎంపిడిఓ యుగంధర్ రెడ్డి,మండల వైద్యాధికారులు డాక్టర్ నర్మద,డాక్టర్ మాధురి , ఏఎన్ఎం లు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు..



## చదువుతోపాటు క్రీడలలో రాణించాలి

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** ప్రతి విద్యార్థి చదువులతో పాటు క్రీడలలో రాణించి జాతీయస్థాయి గుర్తింపును తేవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గస్థాయి ఖోఖో క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదం చేస్తాయని తెలిపారు.యువత క్రీడలను అలవాటు చేసుకోవాలని, క్రీడలు మాత్రమే ఆరోగ్యాన్ని కాపాడటమే కాక, క్రమశిక్షణను పెంపొందిస్తాయని సూచించారు. ఈనాటి కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రీనివాసరావు, డి.ఎస్.పి ప్రసన్న కుమార్,తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పిఏసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, ఎంఈఓ రాములు నాయక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, భూరెడ్డి సంజీవరెడ్డి, కళ్ళెం కృష్ణారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,పగిళ్ళ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, మత్తు పదార్ధాలకి విద్యార్థులు, యువకులు దూరంగా ఉండాలి.

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ పుట్టినరోజు సందర్భంగా "సేవా పక్వాడా" ఉత్సవాల్లో భాగంగా బి జె వై ఎం నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ ఆధ్వర్యంలో నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకి డ్రగ్స్, మత్తు పదార్థాలు క్రమశిక్షణ అనే అంశాల మీద వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్, మత్తు పదార్ధాలకి దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల్లో దేశభక్తి, సామజిక బాధ్యత భావం పెంపొందించిండమే ఈ పోటీల ప్రధాన ఉద్యేశ్యమని, యువతలో వికసిత్ భారత్ భావనను మలుపు తిప్పేలా సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ కార్యక్రమాలు ఎంతగానో తొడ్పాటునిస్తాయని అన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోహన్ రావు, నాయకులు పొల గోని నాగరాజు, నాంపల్లి శంకర్, మారె పాకుల శివ, నాంపల్లి శివ, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.






## నాంపల్లి ప్రభుత్వ హెచ్.పీ గ్యాస్ గోదాంలో అందుబాటులో ఉన్న సిలిండర్లు

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వం సివిల్ సప్లై హెచ్ పి గ్యాస్ గోదాం లో నాంపల్లి, మర్రిగూడెం, చింతపల్లి, గుర్రంపూడ్, చండూర్ మండలాలకు చెందిన గత హెచ్ పి గ్యాస్ కనెక్షన్స్ కలిగిన వినియోగదారులుకు సివిల్ సప్లై హెచ్.పీ గ్యాస్ గోదాం సిలిండర్లు సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాయని సివిల్ సప్లై గ్యాస్ గోదాం ఆపరేటర్ కోరే సత్యనారాయణ ప్రకటన ద్వారా తెలిపారు. గతంలో ప్రభుత్వ హెచ్ పి గ్యాస్ కలెక్షన్లను మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ కి బదలాయించారని, ప్రస్తుతం వాటిని ప్రభుత్వ సివిల్ సప్లై సంస్థకు బదలాయించడం జరిగిందని గతంలో హెచ్పీ గ్యాస్ కనెక్షన్స్ ఉన్న ప్రతి వినియోగదారులు నాంపల్లి మండల కేంద్రంలో గుర్రంపోడు రోడ్ కేతేపల్లి ఎక్స్ రోడ్డు వద్ద వున్న ప్రభుత్వ హెచ్.పీ గ్యాస్ గోదాం లో సిలిండర్లు పొందగలరని తెలిపారు. వివరాల కొరకు ఫోన్ నెంబరు 9966441045 ను సంప్రదించగలరు.

## వెల్సన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు క్యాన్సర్ పై అవగాహన సదస్సు

**క్రైమ్ మిర్రర్ షాబాద్:** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని గత మూడు రోజులు గా వెల్సున్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరియు పడాల చారిటబుల్ ట్రస్ట్ (%రాజు%) వారి సహకారం తో నాగరగూడ, హైతాబాద్, చందనవెల్లి మరియు ముద్దెంగూడ గ్రామాలలోని మహిళలకు, గర్భిణీ స్త్రీ లకు మరియు చిన్న పిల్లల తల్లులకు ఆరోగ్యం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా రొమ్ము కాన్సర్, గర్భశయం ముఖాద్వార కాన్సర్ మరియు పరిశుభ్రత ఇతర ఆరోగ్య విషయాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలకు సుమారు 100 మంది మహిళలు పాల్గొన్నారు. ఇందులో ముఖ్యంగా పడాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హెల్త్ చెకప్ నిర్వహించి మహిళలకు సంబంధించిన క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి వాటిపైన ప్రత్యక్షంగా ఎలాంటి పరిణామాలు ఉంటాయి వాటి నివారణ చర్యలు ఏంటి అనే విషయాలపై క్షుణ్ణంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్సున్ ఫౌండేషన్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) హెడ్ కె. సురేఖ, ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, పడాల చారిటబుల్ ట్రస్ట్ శిక్షకులు ప్రసన్న సౌందర్య మరియు వెల్సున్ సిబ్బంది, గ్రామాలకు సంబంధించిన మహిళలు మాపాల్గొన్నారు.




# బస్తా యూరియా కోసం రైతులు రాత్రింబవళ్లు నిద్రాహారాలు మాని పడిగాపులు

- అన్నదాతని పట్టించుకోని ప్రభుత్వాలు అధికారులు
- సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండల కేంద్రంలో శుక్రవారం అగ్రోస్ రైతు సేవా కేంద్రం గోదాం దగ్గర రైతులతో సిపిఎం నిరసన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ మొదలవడంతో నెల రోజులు కావస్తున్న ఎరువులు అందుబాటులో లేక రైతన్నలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. యూరియా కోసం అర్ధమ రాత్రి రెండు గంటల నుంచి క్యూ లైన్ లలో నిలబడి నిద్రాహారాలు మాని ఆకలిని తట్టుకొని ఈరోజు రైతన్న లైన్ లో నిలబడాల్సిన పరిస్థితి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నికల ముందు రాజకీయ నాయకులు ఓట్ల కోసం వస్తారే తప్ప రైతన్నల కూడు పట్టదని ఆయన అన్నారు. ప్రభుత్వాలు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా స్టాక్ తెచ్చిపెడుతున్నమని చెబుతూ ఇప్పటి వరకు ఈ కొరతను తీర్చలేదని, యూరియా కొరత తీవ్రంగా ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు రాష్ట్రానికి తొమ్మిది మెట్రో టన్నుల యూరియా అవసరముండగా ఇప్పటివరకు కేవలం ఐదు మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చిందని ఆయన తెలియజేశారు. అన్నదాతల కోసం ప్రభుత్వాలు స్పందించకపోవడం ఆందోళన కలిగిస్తుందని ఆయన అన్నారు. ఇక్కడున్న అగ్రికల్చర్ ఆఫీసర్స్ టోకెన్ సిస్టంతో ఒక రైతుకు ఒక టోకెన్ ఇవ్వడంతో రెండు ఎకరాలు ఉన్న రైతుకు ఒకటే బస్తా 5 ఎకరాలు ఉన్న రైతుకు ఒకటే బస్తా 10 ఎకరాలు ఉన్న రైతుకు ఒకటే బస్తా ఇస్తున్నారు ఎటు సరిపోని స్థితిలో పంటలు నష్ట పోయే పరిస్థితి అన్నదాతలకు ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు ఇప్పటికైనా రైతుల గోడిని పట్టించుకోవాలని సరిపడా ఎరువులు అడిగిన రైతులందరికీ ఇవ్వాలని దళారు వ్యవస్థను నివారించాలని ప్రతి షాపులో యూరియా అందుబాటులో తక్కువ ధరలకు దొరికే విధంగా ఉండాలని లేని ఎడల సిపిఎం పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని రైతులను ఏకం చేసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నక్కనబోయిన నరసింహ, బండి రవి, వెంకటయ్య, నల్లపు నాగరాజు, మేకల చంద్రయ్య, దండిగా వీరయ్య, ఆకులపల్లి వెంకటయ్య, అంకులమ్మ, సైదమ్మ, రాములమ్మ, ఎల్లమ్మ అలివేలు, నాగరాజు, పరమేష్, వేలాద్రి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాల డైలీ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(కడ్తాల్):** గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్లలో పనిచేస్తున్న డైలీ వేజ్, కాంటినింజెంట్ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి డిమాండ్ చేశారు. కడ్తాల్ మండల కేంద్రం గిరిజన ఆశ్రమ పాఠశాల ఆవరణలో కడ్తాల్, ఆమనగల్, మైసిగండి తదితర ప్రాంతాలకు చెందిన ఆశ్రమ పాఠశాలల డైలీ వర్కర్ల సమ్మె కార్యక్రమానికి మద్దతు పలికారు. ఎనిమిది రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ఉండడాన్ని తీవ్రంగా ఖండించారు. అదేవిధంగా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం శూన్యమైనందునే విధిలేక సిబ్బంది సమ్మె నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఆయా పాఠశాలలలో పనిచేస్తున్న వర్కర్లకు రూ. 13,800/- వచ్చే జీతాన్ని ఈ ప్రభుత్వం రూ. 11,700/- కు తగ్గించడం ఎంతవరకు సమంజసం అని అడిగారు. ప్రభుత్వం జీవో నెంబర్ 64 వెంటనే ఉపసంహరించుకొని, ప్రస్తుత నిబంధనలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారమే జీతభత్యాలు అందించాలని డిమాండ్ చేశారు. సుమారు పది నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్న వర్కర్ల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం చోద్యం చూస్తుందని, వెంటనే పెండింగులో ఉన్న పది నెలల జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుండి స్పందన లేనందున సమ్మెలో మార్పు లేకపోవడంతో విద్యార్థులు చేసేది లేక ఇంటి బాట పట్టడంతో, విద్యా వ్యవస్థపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి స్పష్టంగా కనిపిస్తుందని ధ్వజమెత్తారు. ప్రభుత్వం వెంటనే స్పందించి డైలీ వేజ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని లేనిచో ఉద్యమం మరింత తీవ్రతరంగా రూపుదిద్దుకుంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, బీసీ సంఘం మండలాధ్యక్షుడు పిప్పళ్ళ వెంకటేష్, మాజీ గ్రామ రైతు కోఆర్డినేటర్ నర్సింహ్మా,బీఆర్ఎస్ నాయకులు గూద రాములు, సిద్దిగారి దాసు, అమృతం పాండు, గుడెపు మహేష్, శేఖర్, సురేష్, మహిళా వర్కర్లు సైదమ్మ, సంతోష, అలివేలు, పద్మ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పండ్లు వాటర్ బాటిల్లను అందించిన బీఆర్ఎస్ నాయకులు

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంలో యూరియా కోసం రైతులు ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా క్యూలైన్లో నిలబడ్డారు. విషయం తెలిసిన బీఆర్ఎస్ మండల నాయకులు మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ సహకారంతో శుక్రవారం రైతులకు అరటి పండ్లు వాటర్ బాటిల్లను అందించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ రైతులు యూరియా కోసం పడుతున్నారని రాత్రి మూడు గంటల నుంచి టోకెన్ల కోసం తమ



వ్యవసాయ పనులు అన్ని వదులుకొని యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారని, దిగుబడి తగ్గుతుందని రైతులు యూరియా కోసం అష్ట కష్టాలు పడుతున్నారని ఆవేదన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్, మండల మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చూడి లింగారెడ్డి, మండల నాయకులు గాడుదల లింగరాజు యాదవ్, కొౘర్ల బాబురావు, మొగుళ్ల వెంకన్న, బత్తుల విజయ్ కుమార్, బొడ్డు వెంకన్న,కనకటిమహేష్, వీరు యాదవ్, శ్రీహరి సాగర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## షాబాద్ లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**క్రైమ్ మిర్రర్ షాబాద్:** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని చందన్వెల్లి గ్రామంలో 9 లక్షలతో సిసి రోడ్లు మరియు అండర్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాబోయే కాలంలో చేవెళ్ల నియోజకవర్గంలో సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేస్తానని, నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు సిసి రోడ్లు మరియు అండర్ డ్రైనేజ్ వ్యవస్థను పూర్తిగా నిర్మిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, చేవెళ్ల స్వామి, బేగరి యాదయ్య, రాహుల్ గుప్తా, రవీందర్ నాయక్, టేకులపల్లి రాఘవేంద్ర స్వామి, సత్తిని వెంకటయ్య, దాసరి రాజమల్లయ్య, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాటం మహేష్‌కు కాంగ్రెస్ నాయకుల నివాళి



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం సోదరుడి కాటం రాములు కుమారుడు కాటం మహేష్ ఇటీవల మృతిచెందారు. శుక్రవారం డీసీసీ కార్యదర్శి కందిమల్ల శశిపాల్ రెడ్డి ఆపార్టీ నాయకులతో కలిసి గ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి మహేష్ చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించారు. బాధిత కుటుంబాన్ని, బంధువులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, దేవస్థానం మాజీ చైర్మన్ తెల్సూరు సైదులు, డైరెక్టర్ ఏర్పుల నరసింహ, నాయకులు సాగర్ల నాగరాజు, కాటం గణేష్, గుండెబోయిన శేషు, వంశీ, విగ్నేష్ ఉన్నారు.

# వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయమునీ తనిఖీ నిర్వహించిన: జోగులాంబ జోన్-డీఐజీ ఎల్ ఎస్. చౌహాన్

- రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్స్ లేకుండా చూడాలి
- నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి.
- పోలీసులు నూతన సాంకేతిక వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలి



**నారాయణపేట ప్రతినిధి ,సెప్టెంబర్ 19 ( క్రైమ్ మిర్రర్):** నారాయణపేట జిల్లా పరిధిలోని కోస్గి మద్దూర్ పోలీస్ స్టేషన్లో శుక్రవారం రోజు లిజోగులాంబ జోన్ -7 డీఐజీ ఎల్ ఎస్. చౌహాన్ వార్షిక తనిఖీల్లో భాగంగా కోస్గి సర్కిల్ ఆఫీస్ ను తనిఖీ నిర్వహించారు. కోస్గి పోలీస్ స్టేషన్లో పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం సర్కిల్ ఆఫీస్ రికార్డులను పరిశీలించారు. అనంతరం మద్దూర్ పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ డి ఐ జి కి పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి తగిన సలహాలు సూచనలు చేశారు. అనంతరం పోలీసు స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. పోలీస్ అధికారులు సిబ్బందితో మాట్లాడి వారు నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకుని వారి సమస్యలు ఉంటే నేరుగా తెలపాలని సూచించారు. ఈ సందర్భంగా డి ఐ జి వారితో మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం ఎంతో బాధ్యతాయుతమైందని కష్టపడి బాగా పనిచేయలని తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని సూచించారు. పోలీసులు నూతన సాంకేతిక పరిజ్ఞానం పై ఎప్పటికపుడు అప్డేట్ కావాలని తెలిపారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. విధి నిర్వహణ ఎలాంటి సమస్యలు ఉన్న పై అధికారులకు తెలపాలని అన్నారు. అనంతరం నారాయణపేట జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయాన్ని వివిధ విభాగాలు అయినా %ాదీ, ఱజ=దీ%, రికార్డులను, హెడ్ క్వాటర్స్ కు సంబంధించిన రికార్డ్స్, అడ్మిన్ స్టోర్ రికార్డ్స్, ఆయుధల రికార్డులను, %మీ% సెక్షన్ రికార్డులను, హోమ్ గార్డ్ రిజిస్టర్లను మరియు డాగ్ స్కాడ్ రికార్డులను వాటి రిజిస్టర్ లను పరిశీలించారు. తదుపరి నారాయణపేట సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయ రికార్డులను జిల్లా ఎస్పీ గారితో కలిసి తనిఖీ నిర్వహించారు. జిల్లాలో ప్రజా భద్రత నేరాల నియంత్రణ సిబ్బంది పనితీరు ఆధునిక సదుపాయాల వినియోగం వంటి అంశాల పై సమక్ష చేపట్టారు. రికార్డుల నిర్వహణ ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉండాలని, కార్యాలయాలలో (5%ం% ఇంప్లిమెంటేషన్ చేయాలని) రికార్డులను క్రమ పద్ధతిలో ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు తెలిపారు.ఈ సందర్భంగా డి ఐ జి ఎస్పీ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమావేశమై క్రిమినల్ కేసులో దర్యాప్తు వేగం, పెండింగ్ కేసుల పరిష్కారం, మహిళలపై జరిగే నేరాలు, డ్రగ్స్ గంజాయి నియంత్రణ, సైబర్ క్రైమ్ లపై తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా పరిధిలో నిఘా వ్యవస్థ పటిష్టంగా ఉండాలని సూచించారు. అనంతరం డి ఐ జి మాట్లాడుతూ... ప్రజలకు, పోలీసులు చేరువయ్యే విధంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ ని మరింత బలపేతం చేయాలని సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజల విశ్వాసం పొందేలా ప్రతి పోలీసు అధికారి కృషి చేయాలని తెలిపారు. ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ వారి సమస్యలకు సత్వర పరిష్కారం అందించే దిశగా కృషి చేయాలని తెలిపారు. జిల్లా పరిధిలో నేరాల నియంత్రణపై దృష్టి సారించి, నేరం చేసిన వ్యక్తులకు కచ్చితంగా శిక్ష పడుతుందని ప్రజలకు భద్రత భరోసా కల్పించాలని సూచించారు. జిల్లా పరిధిలో రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను హాట్ స్పాట్ లుగా గుర్తించి అక్కడ తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. ఈ తనిఖీల్లో అదనపు ఎస్పి ఎండి రియాజ్ హూల్ హాక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, సిఐ లు శివశంకర్, సైదులు, రామ్ లాల్, రాజేందర్ రెడ్డి, ఎస్సై లు బాలరాజు, విజయ్ కుమార్, రాముడు, నరేష్, పురుషోత్తం, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం : ఎమ్మెల్సీ నెల్లికంటీ సత్యం

- లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత




**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేద కుటుంబాలకు ఎంతో భరోసానిస్తుందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో నారాయణపురం చిట్యాల మునుగోడు మండలాలకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. సీఎం రిలీఫ్ ఫండ్ తో పాటు రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్య రంగానికి పెద్దపీట వేయాలని కోరారు. పేదలు ఆస్పత్రులలో అధిక మొత్తంలో ఖర్చు చేసిన నగదును ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విచ్చే సహకారాన్ని పెంచాలని సందర్భంగా కోరారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురు మిద్దె శ్రీనివాస్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుజ రామచంద్రం, బులుగూరి నరసింహ,తీర్పారి వెంకటేశ్వర్లు, యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గొని గాలయ్య సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి లాలు , సురిగి చలపతి,సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, మాజీ జెడ్పిటిసి గోస్కొండ లింగయ్య, సుకంటి శ్రీనివాస్ రెడ్డి,ఈదులకంటి కైలాస్, వనం వెంకన్న, పొట్ట శంకర్ కట్కూరి లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు....

## పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత

- సేవా పక్వాడ్ కొందుర్గు మండల కన్వీనర్ కొమరబండ శ్రీశైలం
- కొందుర్గు బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం



**క్రైమ్ మిర్రర్ కొందుర్గు:-** గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని 15 రోజుల సేవా కార్యక్రమాలలో భాగంగా ఈరోజు కొందుర్గు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం సేవా పక్వాడ్ మండల కన్వీనర్ కొమరబండ శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించి దేవాలయ పరిసరాలు శుభ్రపరిచారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని రోగాల బారిన పడకుండా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు కార్యకర్తలందరూ సేవా కార్యక్రమాలలో నిమగ్నం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, సీనియర్ నాయకులు బలవంత్ రెడ్డి, బోయ అశోక్, ప్రధాన కార్యదర్శిలు చందు ముదిరాజ్, కార్తిక్ యాదవ్, నాయకులు గణేష్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# తీర్మానం పొందిన పనులను త్వరితగతిన పూర్తి చేయండి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల బాలాపూర్ స్మశాన వాటికలలో పర్యటించిన మాజీ మేయర్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి, చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. గత కౌన్సిల్ లో జరిగిన తీర్మానాలకు సంబంధించి జరిగిన పనులను మరియు ఇంకా జరగవలసిన పనులను అధికారులతో కలిసి పర్యవేక్షించారు. గ్రామంలోని ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రహరీ గోడ నిర్మాణాన్ని పరిశీలించి గేటును ఏర్పాటు చేయాలని అలాగే చెట్లతో కూడిన పరిసరాలను శుభ్రం చేసి మిగిలిపోయిన సీసీ పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఎర్ర జైహింద్, మార్కెట్ కమిటి డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, డీఈఈ వెంకన్న, ఏఈఈ హరీష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తమ ప్రాంత సమస్యలను తీర్చలేకపోయినా మాజీ ప్రజాప్రతినిధులు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోబడ్డ ప్రతినిధులు తమ ప్రాంత సమస్యలను పరిష్కరించకుండానే మాజీలు అయిపోయారని ఆరోపించిన బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి. మాజీ మేయర్ మాజీ డిప్యూటీ మేయర్ ఊరిలోనే అంబేద్కర్ విగ్రహం సాక్షిగా చెత్త కుప్పలతో బాలాపూర్ దురవస్థ అధికారులు మాజీ ప్రజాప్రతినిధులకు కనిపించడం లేదా అంటూ రామకృష్ణారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలో పరిస్థితి తీవ్రంగా దారుణంగా ఉందని సాక్షాత్తు అంబేద్కర్ విగ్రహం ఎదుటే చెత్త కుప్పలు పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తోందని వీధులు బురదతో నిండిపోయి, డ్రైనేజీ లీకేజీలు పూడ్చక ప్రజల ఆరోగ్యాన్ని ముప్పులోకి నెడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత దయనీయమైన పరిస్థితి ఉన్నా ఈ ఊరిలోనే నివసించే మాజీ మేయర్ ఏం చేస్తున్నారని, మాజీ డిప్యూటీ మేయర్ ఈ దురవస్థ చూడరా మాజీ కార్పొరేటర్లు ఇప్పటికీ ప్రజల కోసం బదులు చెప్పలేరా ప్రజలు ఎన్నుకున్న వారే తమ ఊరి సమస్యలు చూసుకోలేకపోతే ప్రజలకు ఏం ఉపయోగమని, అధికారులు బాధ్యతారాహిత్యంగా కళ్ళు మూసుకొని కుర్చీల్లో కూర్చుని జీతాలు వసూలు చేసుకుంటున్నారని, ప్రజలు పన్నులు కట్టేది చెత్త కుప్పల్లో, మురికిలో జీవించేందుకా అని, ప్రజా సమస్యలపై స్పందించని అధికారులు, నోరు మూసుకున్న మాజీ ప్రజాప్రతినిధులు వెంటనే మేల్కొని పనిచేయాలని లేనిపక్షంలో ప్రజలే మీకు బదులు చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.

# దుర్గామాత అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం :గుండు ముత్తయ్య గౌడ్



**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** దుర్గామాత అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని టి యు డబ్ల్యు జె రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం భువనగిరి మండలం వడాయి గూడెం గ్రామ బొడ్రాయి సెంటర్ దుర్గామాత ఉత్సవ నూతన కమిటి ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ముత్తయ్య గౌడ్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా గ్రామంలో బొడ్రాయి సెంటర్ వద్ద అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ప్రతి ఏడాది కన్నా భిన్నంగా ఈ ఏడాది అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తామని తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధి తో పాటు గ్రామంలో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు అనంతరం దుర్గామాత ఉత్సవ నూతన కమిటీని గ్రామస్తుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆర్గనైజింగ్ చైర్మన్ గా గుండు ముత్తయ్య గౌడ్,గౌరవ అధ్యక్షులుగా బబ్బూరి సురేష్ గౌడ్,ముద్దసాని ఉపేందర్,నోముల నర్సింహ యాదవ్ ముఖ్య సలహాదారులు గుండు మనీష్ గౌడ్ గౌరవ సలహాదారులు కళ్లెం కృష్ణ గౌడ్,శెట్టి గోపాల్ యాదవ్, కోట ఆంజనేయులు చందాదారుల కమిటి చైర్మన్ %డ% వైస్ చైర్మన్ లుగా రాసాల నర్సింహ యాదవ్, జక్కుల చంద్రయ్య యాదవ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడుగా బబ్బూరి సుమన్ గౌడ్ (డుమ్ము),ప్రధాన కార్యదర్శిగా నీల ఆంజనేయులు గౌడ్ కోశాధికారి గుండు రవి గౌడ్ ఉపాధ్యాక్షులు గా కోట చంద్రశేఖర్ (సీఎం),కళ్లెం సాగర్ గౌడ్,కోల సందీప్ (బన్నీ),చుక్కల రామారావు యాదవ్, కోట లక్ష్మయ్య సహాయ కార్యదర్శులు బబ్బూరి సుమన్ గౌడ్ (పెద్ద),పబ్బాల చిన్న వంశరాజ్, కంచనపల్లి రమేష్ గౌడ్,కోట నరేష్,కోట చిన్న స్వామి ప్రచార కార్యదర్శి స్వర్గం శివ,బబ్బూరి దినేష్ గౌడ్, పబ్బాల సంజీవ వంశరాజ్ ఆర్గనైజింగ్ కమిటి సభ్యులు గా కోట ఉప్పస్వామి,నోముల భాను యాదవ్,బబ్బూరి మురళి గౌడ్ కమిటి సభ్యుల నిధి సేకరణ (డబ్బుల సేకరణ) కమిటి చైర్మన్ గా మాటూరి శంకర్ గౌడ్ ని ఎన్నుకున్నట్లు తెలిపారు.

# రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



**నూతనకల్(క్రైమ్ మిర్రర్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రజలను గమ్యస్థానాలకు చేరవేస్తున్న ఆటో కార్మికులపై చలాన్ల వేధింపులు మానుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం నూతనకల్ మండల కేంద్రంలో జిల్లా ఆల్ రోడ్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ అండ్ వర్కర్ సీనియర్ యూనియన్ ప్రథమ జిల్లా మహాసభలు జరిగాయి. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వ విధానాల ఫలితంగా నేడు రవాణా రంగం తీవ్ర సంక్షోభంలో ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 2019 వాహన చట్ట సవరణ చేసి రవాణా రంగ కార్మికులపై జరిమానాలు, శిక్షలు రెట్టింపు చేసిందన్నారు కానీ ఈ దేశంలో రాష్ట్రంలో పెరుగుతున్న వాహనాలకు అనుగుణంగా వాహనాల కొరకు రోడ్ల విస్తరణ,రోడ్ల విభజన జరగలేదన్నారు.రోడ్డు ప్రమాదాలకి ప్రధాన కారణం రోడ్లు బాగో లేకపోవడం,వాహన సాంకేతిక లోపం ప్రధానంగా ఉన్నప్పటికీ కేవలం డ్రైవర్ వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని పాలకులు ప్రచారం చేస్తున్నారని అది అవాస్తమని గణాంకాలు తెలియజేస్తున్నాయని అన్నారు.ప్రతి రోజు ప్రజలకు సరుకుల్ని చేరవేయటంలో, ప్రజల్ని వారి గమ్యస్థానాలకి చేర్చడంలో ట్రాన్స్పోర్ట్ కార్మికులు కీలకపాత్ర వహిస్తున్నారని అన్నారు. దేశంలో రవాణా రంగం జిడిపిలో కీలకపాత్ర పోషించుతుందని అన్నారు .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక విధానాల ఫలితంగా లారీ, ఆటో, ట్రాక్టర్, గూడ్స్ లారీ ఆయిల్ ట్యాంకర్, అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. రవాణా కార్మికులకు పెరుగుతున్న దరలకు అనుగుణంగా ఆదాయాలు లేవని, ప్రభుత్వం విధిస్తున్న చాలాన్,లు ఫైన్ ల వల్ల ఆదాయం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,దేశంలో కేరళ వామపక్షం ప్రభుత్వం మాత్రమే రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసిందని అన్నారు. నిన్నటి వరకు హైదరాబాద్ వరకే పరిమితంగా ఉన్న ఓలా, ఉబర్ రాష్ట్రంలోని అన్ని పట్టణాలకి విస్తరించి నిరుద్యోగ యువతను ఆర్థిక దోపిడీ గురిచేస్తుంది అని అన్నారు. రవాణా రంగ కార్మికులకు సిఐటియు అండగా ఉంటుందని అన్నారు. యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం రాంబాబు మాట్లాడుతూ యూనియన్ రెండు మూడు సంవత్సరాల్లో జిల్లా వ్యాప్తంగా విస్తరించిందని అన్నారు. జిల్లాలోని కార్మికులు ఎదుర్కొంటున్న అడ్డా సమస్య, ప్రభుత్వ అధికారుల నుండి వేధింపులకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆటో కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు అందిస్తానని ఎన్నికల ప్రణాళికలో ప్రకటించి నేటికీ నిలబెట్టుకోలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకి ఉచిత బస్సు పథకం వల్ల మరింత అగాధంలోకి ఆటో కార్మికులు నెట్టివేయబడిన పడ్డారని అన్నారు. ఆటో కార్మికులకు ఆదాయం తగ్గిపోవడం వల్ల ఇఎంఐలు కట్టలేని స్థితి,కుటుంబ సభ్యుల ఆరోగ్యం, పిల్లల చదువు వంటి అనేక ఆర్థిక సమస్యలు పరిష్కారం కాక ఆటో కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డ సందర్భాలు చూస్తూ ఉన్నాం వీటన్నిటికీ వ్యతిరేకంగా ట్రాన్స్పోర్ట్ కార్మికులు యూనియన్ల కతీతంగా ఐక్యఉద్యమాలకు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం ఉపాధ్యక్షులు కే. శంకర్ రెడ్డి, కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక సోమయ్య గౌడ్ ఆర్టీసీ ఎస్ డబ్ల్యు ఎఫ్ నల్లగొండ డివిజన్ కార్యదర్శి బత్తుల సుధాకర్ సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు బి స్వరాజ్యం ఎం రామ్మూర్తి సిఐటియు మండల కన్వీనర్ బొజ్జ శ్రీను స్థానిక ట్రాన్స్పోర్ట్ యూనియన్ నాయకులు ఆర్టీసీ ఎస్ డబ్ల్యు ఎఫ్ డిపో కార్యదర్శి ఉప్పు లక్ష్మణ్,పంతం వెంకన్న,బొజ్జ విజయ్, లక్ష్మణ్,ప్రవీణ్, రాములు, మహిళా నాయకురాలు లక్ష్మి , సైదులు, అనిల్ కుమార్, నరేష్, ఎర్రయ్య,ఈదయ్య జూలకంటి కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# 26న జర్నలిస్టు వర్గాల ఏకతా మహాసభను విజయవంతం చేయండి



**జర్నలిస్టుల మిత్రులారా టిడబ్ల్యూజెఎఫ్ మహాసభకు సిద్ధం అవ్వండి**

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) 3వ మహాసభ ఈ నెల 26న కందుకూరు శుభం కన్వెన్షన్ లో జరగబోయే ఈ మహాసభకు రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, ప్రతినిధులు, సభ్యులు పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు పిలుపునిచ్చారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్ లో మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుల ఆధ్వర్యంలో జిల్లా మూడవ మహాసభల గురించి జిల్లా నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజెఎఫ్ ప్రతినిధులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం, వృత్తి గౌరవం కాపాడటానికి, ఐక్యతతో ముందుకు సాగడమే లక్ష్యమని పేర్కొన్నారు. 3వ మహాసభలో ముఖ్యాంశాలపై చర్చ జరగనుంది. రాష్ట్ర స్థాయి నిర్ణయాలు తీసుకుని జర్నలిస్టుల హక్కుల కోసం కఠినమైన ఉద్యమాలు చేపట్టాలని సంకల్పించారు. జర్నలిస్టు వర్గాల ఏకతా శక్తిని చాటిచెప్పే ఈ మహాసభలో రాష్ట్ర నాయకత్వంతో పాటు ప్రతి జిల్లా నుంచి వచ్చిన ప్రతినిధులు తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. టిడబ్ల్యూజేఎఫ్ సభ్యులు అందరూ తప్పక హాజరై మహాసభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల భవిష్యత్తు కోసం, వృత్తి గౌరవం కోసం జరిగే ఈ మహాసభ చారిత్రాత్మకంగా నిలవనుందని టిడబ్ల్యూజేఎఫ్ చైర్మన్ తో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు అన్నారు. అనంతరం యూనియన్ సీనియర్ జర్నలిస్టులతో పాటు సభ్యులందరి కలిసి జిల్లా మూడవ మహాసభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.

# కల్యాణి నగర్ కాలనీ ముంపుకు బాధ్యులు ఎమ్మెల్యే, కార్పొరేటర్

**వరద ముంపు కాలనీలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటాం**

**ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 19 (క్రైమ్ మిర్రర్) :** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా బాలానగర్ డివిజన్ లోని లోతట్టు ప్రాంతాలైన కల్యాణి నగర్ కాలనీ ముంపుకు గురైందని తెలుసుకొని వెంటనే స్పందించి, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంఛార్జి, టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ తో సంప్రదించి,ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య సహకారంతో ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి హైడ్రా టీంను రంగం లోకి దింపి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేశారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్ కల్యాణి నగర్ కాలనీ ముంపుకు బాధ్యులని ఆరోపించారు. ఈ సమస్య ఎప్పటినుండో ఉందని, శాశ్వత పరిష్కారం కోసం ఎప్పుడు ప్రత్నించలేదని అన్నారు. కేవలం కాలనీ “ఓట్ల- రాజకీయం” చేశారని ఎద్దేవా చేసారు. కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నియోజకవర్గ ఇంఛార్జి బండి రమేష్ దృష్టికి సమస్యను తీసుకొనివెళ్ళి శాశ్వీత పరిష్కారం చూపిస్తాం అని అన్నారు. వరద నీటిని హైడ్రా టీంతో నీటిని మోటార్ సహాయంతో తోడి సమస్యను తాత్కాలికంగా పరిష్కరించిన యుగంధర్ రెడ్డి కి కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్యాణి నగర్ ప్రెసిడెంట్ వసంత్ రావు, మాజీ ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ నాగరాజు, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషర్మన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, కాలకుంట్ల స్వాతి, త్రిలోచన్, శ్రీనివాస్ గౌడ్, మైనారిటీ నాయకులు ముక్తార్ అహ్మద్, ఖాదర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ నాయకులు సుబ్బరాజు జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 19 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని హైదర్ నగర్ డివిజన్ లో హెచ్ఎంటి హిల్స్ లో బిఆర్ఎస్ నాయకులు వెంకటసుబ్బారాజు పుట్టినరోజు వేడుకలు పార్టీ కార్యకర్తలతో, నాయకులతో కలిసి అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హైదర్ నగర్ డివిజన్ లో బిఆర్ఎస్ కార్యకర్తలకు, నాయకులకు కలిసిమెలిసి ఉంటూ పార్టీ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొనే నాయకుడు సుబ్బరాజు అని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డివిజన్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు, శ్యామల రాజు, సంజీవరెడ్డి, శ్రీనివాసరావు, శ్రీకాంత్, పెద్ద భాస్కర్, వాళ హరీష్ రావు, రోజా, గోపరాజు శ్రీనివాస్, రాంబాబు రాజు, శివరావు తదితరులు పాల్గొన్నారు.



# బైకని నరేందర్ యాదవ్‌ని పరామర్శించిన

**కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు యండి రహీం షరీఫ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్**



**సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 19(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకుడు బైకనినరేందర్ యాదవ్ ప్రమాదవశాత్తు బైక్ పై నుండి పడి తీవ్రంగా గాయపడ్డాడు. ఇంటివద్దే వైద్యం చేయించుకుంటూన నరేందర్ ని వారి నివాసంలో పర్మర్శించిన కాంగ్రెస్ పార్టీ మునుగోడునియోజకవర్గం మైనార్టీనాయకుడు యండి రహీం షరీఫ్,ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు. మాధగోని జంగయ్య గౌడ్. ఈ కార్యక్రమంలో వైయస్సార్,యువసేననాయకుడు లొంగరి యాదగిరి కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ నాయకులు ఆంబోతు రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాములు మరణ వార్త తీవ్రంగా కలచివేసింది: మల్లయ్య యాదవ్



**కోదాడ సెప్టెంబరు 19 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ :మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ కార్యకర్త తమలపాకుల రాములు అనారోగ్య తో మరణించారు రాములు మరణ వార్త మనసుని తీవ్రంగా కలిసి వేసిందని మాజీ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు తమలపాకుల రాములు మరణ వార్త తెలుసుకొని శుక్రవారం మృతిని నివాస గృహానికి వెళ్లి పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాములుతో గత 20సంవత్సరాలుగా ఉన్న అనుభందాన్ని నెమర వేసుకుని రాములు మరణవార్త తీవ్రంగా కలచివేసిందని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని రాములు కుటుంబానికి అండగా ఉంటానని మనోధైర్యం కల్పించి సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, టిఆర్ఎస్ మండల నాయకులు బెల్లంకొండ బ్రహ్మం,అన్నెం అంజిరెడ్డి, షేక్ ఉద్దాండు,అన్నెం వెంకట్ రెడ్డి,బెల్లంకొండ వెంకటేశ్వర్లు,బానోతు చంద్యా, అభిధర్ నాయుడు, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల్లో చైన్ స్నాచింగ్ కేసును చేదించిన జగిత్యాల రూరల్ పోలీసులు...!



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంగంపల్లి గ్రామంలో జరిగిన చైన్ స్నాచింగ్ కేసు లో నిందితుడి అరెస్టు. విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన జగిత్యాల డీఎస్పీ డి.రఘుచందర్.మన్నే గంగరాజం.హబ్సీపూర్ గ్రామం,నిందితుడిని వద్ద నుండి తులం నర బంగారు కుతి కట్టు, హీరో హెూండా వాహనం,ఫోన్ స్వాధీనపరచుకున్నరు.

# ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**బస్తి దావఖాన, పార్క్ లో ఉన్న 2.5 టన్నుల వ్యర్థాలను తొలగించిన బిజెపి నాయకులు**






**కూకట్ పల్లి, సెప్టెంబర్ 19 (క్రైమ్ మిర్రర్) :** ప్రతి ఒక్కరు తమ తమ ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకుంటూ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కూకట్ పల్లి డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షులు బాలు యాదవ్ అన్నారు. స్వచ్ఛభారత్ అభియాన్ (పక్వాడ) లో భాగంగా శుక్రవారం డివిజన్ పరిధిలో గల ప్రగతి నగర్ బస్తి దవాఖానా, హెచ్ఎండిఏ పార్క్, రోడ్లమీద ఉన్న దాదాపు 2.5 టన్నుల వ్యర్థాలను బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు బాలు యాదవ్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో ఎవరు చెత్త వేయవద్దు అని, ప్రతి ఒక్కరు తమ తమ ఇంటి వద్దకు వచ్చే చెత్త ఆటోలలో వేయాలని ప్రజలకు సూచించారు. రోడ్లమీద చెత్తను వేయడం వలన వ్యర్థ పదార్థాలు కూలిపోయి అనారోగ్యాల బారిన పడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు భూపాల్ రెడ్డి, జిఎస్ శ్రీకాంత్ యాదవ్, సీనియర్ నాయకుడు గంగుల రాజిరెడ్డి, బీజేవైఎం సాయి, వాయిస్ ప్రెసిడెంట్ కవిత, వాయిస్ ప్రెసిడెంట్ ప్రశాంత్, సీనియర్ నాయకుడు మురళీ, మహిళా మోర్చా సంధ్య, రజినీ, అరుణ, సుకనియా, కిషోర్, నరేష్, విక్రమ్, రవి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొని స్వచ్ఛ భారత్ అభియాన్ ని విజయవంతం చేశారు.

## కలం వీరునికి జన్మదిన శుభాకాంక్షలు

**కూకట్ పల్లి జర్నలిస్ట్ ల సమక్షంలో న్యూస్ ఎక్స్ ప్రెస్ ఎడిటర్ బాసురు సాయి జన్మదిన వేడుక**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 19 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం లో న్యూస్ ఎక్స్ ప్రెస్ తెలుగు దిన పత్రిక ఎడిటర్ బాసురు సాయి జన్మదిన వేడుక జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ నాయకులు తెల్ల హరికృష్ణ కూకట్ పల్లి నియోజకవర్గంలోని పత్రికా విలేఖర్ల సమక్షంలో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు హరికృష్ణ మాట్లాడుతూ సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుండి, రాసే ప్రతీ అక్షరాన్ని సమాజ శ్రేయస్సు కొరకై పాటు పడుతూ, పెన్ను ను గన్ను గా మలిచి అక్రమార్కుల వెన్నులో వణుకు పుట్టించి పత్రికా రంగంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న న్యూస్ ఎక్స్ ప్రెస్ ఎడిటర్ సాయి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్ట్ పరమేష్ తో పాటు న్యూస్ ఎక్స్ ప్రెస్ కూకట్ పల్లి రిపోర్టర్ షబ్బీర్, కూకట్ పల్లి రిపోర్టర్లు నాగరాజు, శ్యామ్ సుందర్, పంతం వెంకటేష్, కుల్ల రాజు, నగేష్, అంజి బాబు, కోటేష్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా పైడాకుల అశోక్ జన్మదిన వేడుకలు



**వాజేడు, సెప్టెంబర్ 19, (క్రైమ్ మిర్రర్ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ 40వ జన్మదిన వేడుకలను వాజేడు మండలంలోని ధర్మవరం గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విక్రాంత్ మాట్లాడుతూ అహర్నిశలు కష్టపడుతూ ములుగు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ నిండు నూరేళ్ళు, ఆయురారోగ్యాలతో జీవిస్తూ పార్టీని మరింతగా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వాజేడు మండల అధ్యక్షుడు గౌరారపు సర్వేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ములుగు జిల్లా యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లగాసు రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట నరసింహారావు, ధనిశెట్టి రాంబాబు, బొల్లె రమేష్, మహిళలు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం డైరీ ఆవిష్కరణ




**వాజేడు, సెప్టెంబర్ 19, (క్రైమ్ మిర్రర్ న్యూస్):** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో తెలంగాణ పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం వార్షిక డైరీని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, మండల విద్యాశాఖ అధికారి(ఎంఈఓ) వెంకటేశ్వరరావు లు సంయుక్తంగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోరిక రామన్న నాయక్ మాట్లాడుతూ పిఆర్టియు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గాలిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి నాయకత్వంలో సంఘం ప్రతి జిల్లాలో బలపడుతూ ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. అలాగే ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పిఆర్టియు సంఘం వాజేడు మండల అధ్యక్షుడు సతీష్, ప్రధాన కార్యదర్శి సంధ్య, పిఆర్టియు సంఘం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## జెసిబిని తరలిస్తున్న కంటైనర్ లారీ బోల్తా

**తృటిలో తప్పిన ప్రమాదం**



**వాజేడు, సెప్టెంబర్ 19, (క్రైమ్ మిర్రర్ న్యూస్):** ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోగల టేకులగూడెం గ్రామ శివారులో శుక్రవారం మధ్యాహ్నం ఘోర ప్రమాదం తప్పింది. 163వ జాతీయ రహదారిపై బీరమయ్య గుట్టల మొదటి మలుపు వద్ద జెసిబిని తరలిస్తున్న కంటైనర్ లారీ అదుపుతప్పి రోడ్డు పక్కకు ఉన్న పొదల్లోకి దూసుకుపోయింది. అదృష్టవశాత్తు కంటైనర్ లో ఉన్న జెసిబి సిబ్బంది అప్రమత్తంగా కిందకు దూకడంతో స్వల్ప గాయాలతో తప్పించుకున్నారు. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం లారీ బ్రేకులు ఫెయిల్ కావడంతో నియంత్రణ కోల్పోయి రహదారి నుంచి సుమారు 30 అడుగుల దూరం వరకు దూసుకుపోయి ఉండొచ్చని తెలిపారు. పొదలు, చెట్లు అడ్డుగా ఉండడంతో వాహనం ఆగిపోయింది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నా సర్టిఫికెట్ పోయింది ఎవరికైనా దొరికితే ఇవ్వండి




**గండిపేట్ : (క్రైమ్ మిర్రర్):** నేను ఆరాంఘర్ నుంచి మైలార్దేవ్ పల్లి కి బస్సు లో వెళుతుంటే నా వికలాంగుల సర్టిఫికెట్ తప్పిపోయిందని, ఎవరికైనా దొరికితే ఇవ్వాలని ఎడ్ల శ్రీనివాస్ కోరాడు. అసలే వికలాంగుడైనా నేను ఏలాంటి ఉపాధి లేక ఎంతో ఇబ్బంది పడుతుంటే సర్టిఫికెట్ తప్పి పోవడం తో చాలా ఇబ్బంది పడుతున్నానన్నారు. అంతే కాకుండా మని ప్యాకెట్ కూడా పోయిందని అందులో ముఖ్యమైన పత్రాలు, ఆధార్ కార్డు ఇతర ముఖ్య మైన పత్రాలు, కొన్ని డబ్బులు కూడా పోయాయని ఆవేదన వ్యక్తం చేశాడు. నా మని ప్యాకెట్ కోసం చాలా చోట్ల వెతికిన లభించలేదన్నారు. అసలే వికలాంగుడైన నేను ఏ ఉపాధిలేక చాలా ఇబ్బంది గా ఉందన్నారు. నా వికలాంగ సర్టిఫికెట్ నెంబర్ ( 23420041804250002 ) ఎవరికైనా నా మని ప్యాకెట్ తో పాటు వికలాంగ సర్టిఫికెట్ దొరికితే నా ఫోన్ నెంబర్ 8886712505 నెంబర్ లో లేదా మైలార్దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ లో అప్పగించాలని కోరాడు.